# ప్రజాశక్తి

ఆదివారం 17 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

# పేదలైతేనే అభ్యంతరాలు

- చిత్తశుద్ధి ఉంటే ఇళ్లపట్టాలు, స్థలాలు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు
- సిపిఎం ఆధ్వర్యంలో రిలేదీక్షలు ప్రారంభం

పాశం రామారావు తదితరులకు ఎర్ర దండలేసి దీక్షలను ప్రారంభిస్తున్న సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - మంగళగిరి

దాదాపు 25 వేల మంది నిరుపేదలు ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ పరిధిలో ఇళ్లు వేసుకుని జీవిస్తున్నారని, వీరికి ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లోనూ, కొండ పోరంబోకు భూముల్లోనూ ఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. నాలుగు రోజులు పాటు జరిగే దీక్షా శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో నివాసం ఉంటున్న జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ అభివృద్ధి, పేదల గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. సుందరీకరణ పేరుతో పేదల నివాసాలను తొలగించడం దారుణమన్నారు. ఎమ్మెల్యేగా ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామాతో చివరకు ఎమ్మెల్యే కూడా లేకుండా ఈ నియోజకవర్గాన్ని జగన్ చేశారని విమర్శించారు. నియోజకవర్గంపై నిజంగా ప్రేమ‌ుంటే మిగిలిన నిధులు కూడా నెల రోజుల్లో ఇచ్చి అభివృద్ధి పనులు చేయాలని, ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజవర్గానికి ఇన్‌ఛార్జులను మార్చడం కాదని, అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం అభ్యంతరాలు చెబుతోందని, సీతానగరం కొండమీద స్వామీజీలకు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నారని రాజధాని ఇక్కడే ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం రాజధానిగా మారుస్తానని చెప్పడం, అక్కడ కూడా నివాసం కట్టుకోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ సిపిఎం చేసిన పోరాటాల ఫలితంగా అనేక కాలనీలు ఏర్పడ్డాయని, వాళ్లందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఎన్నికల సందర్భంగా పాలక పార్టీలు పట్టాలు ఇస్తామని చెబుతున్నా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని విమర్శించారు. 20వ తేదీన మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ప్రజల పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ డబ్బు ఖర్చేమీ లేకుండా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వొచ్చని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి

▶ 2లో

## సాబ్జికి ఉపాధ్యాయులు, విద్యార్థుల నివాళి

ప్రజాశక్తి - పెదకూరపాడు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జి మరణం ఉపాధ్యాయ లోకానికి, ఉద్యమాలకు తీరని లోటని పెదకూరపాడు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం కె.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు పాఠశాలలో సాబ్జి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. ఉద్యమాల ద్వారా ఎన్నో విజయాలకు సాబ్జి శ్రీకారం చుట్టారని, ఆయన స్ఫూర్తితో యువత, విద్యార్థులు, సమాజం హక్కులు సాధించుకోవడానికి కంకణం కట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సాంబశివరావు, మర్రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ నాగరాజు, రాధాకృష్ణ, నరేష్, శ్రీకాంత్, కన్యాకుమారి, దయామణి, రజియా, సత్యవతి, మహేశ్వరి పాల్గొన్నారు.

## 80 ఏళ్లు దాటితే ఇంటి వద్దే ఓటుహక్కు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్-2024కు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రక్రియలు పూర్తిచేసి, 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలూ పకడ్బందీగా తీసుకోవాలని ఇఆర్వోలు, ఎఇఆర్వోలకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్ఎస్ఆర్ 2024పై సమీక్షించారు. కేంద్ర ఎన్నికల బృందం ఈ నెల 22, 23 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్న

▶ 2లో

# పరిష్కరించేదాకా వెన్నంటే..

- రౌండ్‌టేబుల్ సమావేశంలో పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు
- 5వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలకు సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ అండగా ఉంటామని వివిధ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట శిబిరాన్ని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి సందర్శించి మాట్లాడారు. గుంటూరు శిబిరంలో సిఐటియు గుంటూరు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, ఐఎల్‌సి ఉద్యోగుల సంఘం నాయకులు వివికె సురేష్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి సలీం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పి.శ్రీనివాసరావు, జనసేన జిల్లా నాయకులు బి.మల్లిక, ఎ.హరి, టిడిపి లీగల్ నాయకులు సెల్ సిహెచ్.రమేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.శంకర్రావు, సిఐటియు పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు జి.శేషగిరిరావు తదితరులు ప్రసంగించారు. నేతాజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజాస్వామ్యయుతంగా నోటీసు ఇచ్చి, సమ్మె చేపట్టినా విచ్చిన్నానికి రకరకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. బెదిరింపులు, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగుల గొట్టటం, రూ.4.5 వేలు వేతనం పెంచినట్లు దుష్ప్రచారం చేస్తోందని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో సెంటర్ల నిర్వహణ సాధ్యం కాదన్నారు. పిల్లల ఆలనా పాలనా చూడటం, వారికి ముక్కొచ్చినా, బాత్‌రూమ్ వచ్చినా శుభ్రం చేసేది అంగన్‌వాడీలేనని చెప్పారు. సెంటర్లు తెరిపించటానికి

▶ 2లో

గుంటూరు రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నేతాజి

నరసరావుపేటలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు, నాయకులు

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం తూములూరులో అంగన్వాడీ కేంద్రం తాళం పగలగొట్టడాన్ని అడ్డుకుంటున్న సిపిఎం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేసి టెక్ ఎక్స్ పో ను ప్రారంభిస్తున్న ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్ తదితరులు

## ఆకట్టుకున్న ఆవిష్కరణలు

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను శనివారం ప్రదర్శించారు. ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్ లాంచనంగా ప్రారంభించి విద్యార్దులనుద్దేశించి ప్రసంగించారు. డ్రైవర్ లేకుండా నడిచే కారు, ఆటోమేటిక్‌గా ఓపెన్ అయ్యే డోర్, ఎదురుగా ఉన్న వాహనాన్ని గుర్తించి తన వేగాన్ని స్వయంగా నియంత్రించుకునే కారు ఇలా అనేక రకాలైన ప్రాజెక్టులను విద్యార్దులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్ మాట్లాడుతూ వినూత్న ఆలోచనలతో విద్యార్దులు రానున్న కాలంలో టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కనుందనే సంకేతాలను ఇవ్వడమే కాకుండా వాటిని నేరుగా తయారుచేసి చూపారని ప్రసంశించారు. ఇంజినీరింగ్‌లోకి అడుగు పెట్టిన మొదటి సంవత్సరంలోనే ఆటోమేటిక్ యంత్రాలను రూపొందించడం అభినందనీయమన్నారు. రాడార్ టెక్నాలజీని, మెటల్ డిటెక్టర్‌ను అనుసందానం చేసి దూరంగా ఉన్న వస్తువులు, ఏ దిక్కున ఉన్నాయో కూడా గుర్తించగలిగే పరికరాలతో పాటు, మనుషులు దగ్గరకు రాగానే తలుపులు తెరుచుకునే యంత్రం, మనిషి ఎన్ని వేళ్లను చూపుతున్నాడో లెక్కించి చెప్పగలిగే రోబో టెక్నాలజీని రూపొందించి విద్యార్దులు అత్యాధునిక టెక్నాలజీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎఫ్ఇడి డిప్యూటీ కో ఆర్డినేటర్ డాక్టర్ సోమ్ లాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో టెక్నాలజీ పట్ల అభిరుచిని పెంచుకున్న తమ విద్యార్థులు రానున్న మూడేళ్లలో మరిన్ని విజయాలను సొంతం చేసుకుంటారని అన్నారు. కె.ఎల్ వర్శిటీలో ఉన్న అత్యాధునిక ల్యాబోరేటరీల వలన విద్యార్దులు టెక్నాలజీలో మరింత లోతుగా పరిశోధన చేయడానికి అవకాశాలు పెరిగాయని అన్నారు. అనంతరం అత్యాధునిక టెక్నాలజీని రూపొందించడంలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్‌లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఎఫ్ ఇ డి డిప్యూటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సోమ్ లాల్, కో ఆర్డినేటర్ లు డాక్టర్ శివగంగ ప్రసాద్, డాక్టర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ఆధ్వర్యంలో విజయ్ దివస్

**ప్రజాశక్తి తెనాలి**

స్థానిక కొత్తపేట రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌సిసి ఆధ్వర్యంలో విజయ్ దివస్ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం షేక్ మౌలాబి అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1971 డిసెంబర్ 16 చరిత్రలో మరిచిపోని రోజు అన్నారు. భారత్-పాకిస్తాన్ యుద్ధంలో పాకిస్తాన్ సైన్యం దాదాపు 93 వేలమంది ఆయుధాలను విడిచి వెనుతిరిగారని గుర్తు చేశారు. భారత్ సైన్యం యొక్క దీరత్వం గొప్పదని ప్రశంసించారు. పిఐ స్టాఫ్ సుబేదార్ అవతార్ సింగ్ మాట్లాడుతూ పాకిస్తాన్తో యుద్ధం 13 రోజులు జరిగిందని, దానిలో భారత సైన్యం విజయ పతాకం ఎగరవేసిందన్నారు. ఆ ఘటన స్మారకంగా ప్రతి ఏటా డిసెంబర్ 16ను విజయ్ దివస్గా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్సిసి 22వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కలనల్ జై మహేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ పరిశా సర్దార్, ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, సిహెచ్ సుందర్రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిష్కరించేదాకా వెన్నంటే..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని పలుచోట్ల లబ్దిదారులు అడ్డుకొని, అంగన్‌వాడీలకు అండగా ఉంటున్నారని తెలిపారు. సమ్మె కేవలం అంగన్‌వాడీల కోసమే కాదని, పేద గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసమని వివరించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, సంక్షేమ పథకాల వర్తింపు, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ పెంపు, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చటం తదితర డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకూ అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అంగన్‌వాడీలు నోటికి నల్ల రిబ్బన్లు కొట్టుకొని నిరసన తెలిపారు. సమ్మెకు టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గ నాయకులు ముజీబ్ సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు పి.దీప్తి మనోజ, టి.రాధ, నాయకులు చిన వెంకాయమ్మ, పద్మ, రమణ, వేదవతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. అధికారుల బెదిరింపులను తట్టుకుని పట్టుదలతో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఆదివారం నుండి లబ్ధిదారుల మద్దతు కూడగట్టే ప్రయత్నాన్ని అంగన్వాడీలు చేపడుతున్నట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కెపి.మెటిల్డాదేవి చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని సమ్మె శిబిరాన్ని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిస్టి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. చిస్టి మాట్లాడుతూ చలి చీమల వంటి అంగన్వాడీలు, వారి కుటుంబ సభ్యులు తలుచుకుంటే ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని గద్దె దించే శక్తి ఉందన్నారు.

గుంటూరులో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు, నాయకులు

సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల ద్వారా సాధించిన గత విజయాలను గుర్తు చేశారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించాల్సిందేనని, సెంటర్ తాళాలు పగలగొట్టి అంగన్వాడీలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, రాజధాని నిర్మాణం, తదితర రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రశ్నించకుండా జగన్మోహన్‌రెడ్డి నోటికి మోడీ వేసిన తాళాన్ని పగలగొట్టాలని, రాష్ట్ర ప్రజల కోసం బిజెపిని ప్రశ్నించాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో స్కీం వర్కర్లు, అంగన్వాడీలు, కార్మికులు, ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శివకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అవరోధాలు, అడ్డంకులు సృష్టించినా, ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించినా వెనక్కు దగ్గేది లేదన్నారు. ప్రభుత్వానికి అంగన్వాడీల నిరసన సెగ తగిలేలా పోరాడాలని పిలుపునిచ్చారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడీ కేంద్రాలను నడుపుతామనే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, నిర్మల, ఆదిలక్ష్మి, రేవతి, కవిత, శోభారాణి, విజయ్ కుమారి, రాజకుమారి, శార్వేజి అంగన్వాడీలు పాల్గొన్నారు.

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న పాశం రామారావు, ఎం.సూర్యారావు, జె.వి రాఘవులు, జొన్న శివశంకరరావు, ఎం.రవి, ఎస్ఎస్.చెంగయ్య, ఎం.పకీరయ్య

## పేదలైతేనే అభ్యంతరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే వెంటనే ఆ పని చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి మాట్లాడుతూ దశలవారీగా జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిపాలన వ్యవస్థను స్తంభింపజేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, జొన్న శివశంకరరావు, ఎం.పకీరయ్య మాట్లాడుతూ మంగళగిరి ఆటోనగర్‌ను చెరువు పోరంబోకుగా ఉంటే వెంటనే చట్టం చేసి నిర్మాణాలు చేపట్టారని, పేదలకు మాత్రం పట్టాలు ఇవ్వడానికి మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డి పట్టాలి ఇప్పించారని, ఇప్పుడూ కనీసం అదే తరహాలో ఇవ్వాలని కోరారు. సాయంత్రం దీక్షలను పాశం రామారావుకు సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. దీక్షల్లో సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి డి.వెంకట్ రెడ్డి, నాయకులు డి.శ్రీనివాసకుమారి, డి.విజయభాస్కర్‌రెడ్డి, డి.రాజేంద్రబాబు, ఎన్.దుర్గారావు, మేరీ, ఏలీలమ్మ, తులసమ్మ, వి.శాస్త్రి, సిహెచ్ శ్రీనివాసరావు, నవనీతమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎస్ఎస్.చెంగయ్య, మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, నాయకులు కె.ప్రకాష్‌రావు, టి.శ్రీరాములు, ఎం.బాలాజీ, జె శివబావన్నారాయణ పాల్గొన్నారు.

రామారావుకు నిమ్మరసం ఇచ్చి మొదటి రోజు దీక్షను విరమింపజేస్తున్న పి.బాలకృష్ణ

## ఆలపాటి పెళ్లి కానుక అందజేత

**ప్రజాశక్తి - తెనాలి రూరల :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లికానుకగా నియోజకవర్గ పరిధిలో నూతన వధూవరులకు తాళిబొట్టు, ఉంగరం కానుకగా అందిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం తెనాలి పట్టణం 3వ వార్డు మద్దినేని పూర్ణచంద్రరావు జానకి దంపతుల మౌనిక వివాహం సందర్భంగా ఆమెకు ఆలపాటి పంపిన తాళిబొట్టుతో పాటు చీర, సారేతో అందించారు.

## 80 ఏళ్లు దాటితే ఇంటి వద్దే ఓటుహక్కు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలు, ఎస్ఎస్ఆర్ 2024 ప్రక్రియ సంబంధించిన వివరాలపై నియోజకవర్గాల వారీగా సమీక్షించి సూచనలు చేశారు. 80 ఏళ్ల దాటిన వారు, విభిన్నప్రతిభావంతుల ఓటర్లు కోరితే ఇంటి వద్దనే వారితో బ్యాలెట్ పేపరుతో ఓటు వేయించాల్సి ఉంటుందని, కావున సంబంధిత ఓటర్ల వివరాలను మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించాలని చెప్పారు. ఓటర్ల జాబితాలో జెండర్ రేషియో, ఈపీ రేషియో నిర్దేశిత స్థాయిలో ఉండేలా పరిశీలించాలన్నారు. సమీక్షలో సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగర కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, ఇఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో కె.శ్రీకర్, జిఎంసి అడిషనల్ కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

స్థానిక జెఎంజె కళాశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా డాక్టర్ రెవరెన్ స్లీవా పాల్గొని మాట్లాడారు. లోకరక్షకుడు, కరుణామయుడు క్రీస్తు ప్రేమ, క్రీస్తు చరిత్రను విద్యార్థులకు వివరించారు. క్రిస్మస్ సారాంశాన్ని క్రీస్తు చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. కళాశాల నిర్వాహకులు డాక్టర్ ట్రీసా, ప్రిన్సిపల్ డాక్టర్ షైనీ, వైస్ ప్రిన్సిపల్ మేరీ శారద తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-మంగళగిరి :** మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ మంగళగిరి శాఖ సర్వసభ్య సమావేశం ఈ నెల 17వ తేదీన మంగళగిరి మండల పరిషత్ ఆవరణలో జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు వింత గోపిరెడ్డి, బి వీరాంజనేయులు శనివారం ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రస్తుతం పెన్షనర్లు సమస్యలపై ప్రసంగిస్తారని తెలిపారు. 75 ఏళ్ల నిండిన పెన్షనర్లకు సన్మానం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రోడ్డు దాటుతున్న బైక్‌ను ఢీకొట్టిన కారు

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రొంపిచర్ల

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు దాటుతున్న బైక్‌ను ఢీకొన్న సంఘటన హైవే రోడ్డు పరిధిలో గల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద శనివారం జరిగింది. ఈ సంఘటనలో బైక్ మీద ఉన్న ఇరువురు వ్యక్తులలో ఒక్కరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయినాయి . పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో వడ్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన బోడె భ్రమరాంబ(62), గానుగపంట వెంకటేశ్వరరెడ్డి రొంపిచర్ల నుండి తమ స్వగ్రామానికి బైక్ మీద వెళ్ళుతున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో గల హైవే రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి మార్టూరు వైపుకు వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి వీరి బైక్ ను ఢీకొన్నది. ఈ సంఘటనలో బైక్ రోడ్డు పక్కన గల పొలాల్లోకి దూసుకుపోయి తిరగపడటంతో వారి ఇరువురికి తీవ్ర గాయాలు అయినాయి. సమాచారము తెలుసుకున్న ఎస్ ఐ కె.పి.రవీంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని వారిని చికిత్స నిమిత్తం నరసరావుపేటలో ఒక ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బోడె భ్రమరాంబ (62) మృతి చెందారు. అయితే తీవ్ర గాయాలు అయిన గానుగపంట వెంకటేశ్వరరెడ్డి కి సీరియస్ గా ఉన్న ట్లుగా తెలిసింది. ప్రమాదమునకు కారణమైన కారును, కారు డ్రైవర్ గోరంట్ల ప్రదీప్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రవీంద్ర తెలిపారు.

సంఘటనా స్థలంలో పరిశీలిస్తున్న ఎస్ఐ రవీంద్ర

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-అచ్చంపేట : అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన అచ్చంపేట మండల పరిధిలోని పెదపాలెం గ్రామ వెళ్లే రహదారిలో శనివారం చోటుచేసుకుంది. పంట పొలాల బావిలో శవం కనిపించడంతో సమీప పంట పొలాల వారు పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామం చెందిన సంగు వీర్ల వెంకయ్య(32) గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వెంకయ్య మూడు రోజుల క్రితం వెంకటాపాలెం నుండి అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన బంధువుల వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చాడన్నారు. గురువారం సాయంత్రం నుండి ఫోను స్విచ్ ఆఫ్ చేయటంతో తెలిసిన బంధువులను విచారిస్తున్నామని మతుని భార్య , తల్లిదండ్రులు తెలిపారని, మృతుని తండ్రి హనుమంతరావు తన కొడుకు తలపై బలమైన గాయం కావటం హత్య చేసి వాహనాన్ని తన కొడుకుని బావిలో పడవేశారని ఆరోపణ చేస్తూ ఫిర్యాదు చేశాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు అచ్చంపేట ఎస్ఐ సిహెచ్ మణికృష్ణ, కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికొ భార్య శ్రావణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తనపల్లి తరలించారు.

# భార్య కనిపించడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని శేషారాం ఐకాన్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ముతకని విజయలక్ష్మి (48) మెంటల్‌గా డిప్రెషన్ లో ఉందని, 14వ తేదీ గురువారం నుండి కనబడటం లేదని ఆమె భర్త నరుకుళ్లపాడు పిఎసిఎస్ సీఈవోగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు శనివారం అమరావతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అమరావతి ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు అమరావతి సీఐ వీరబ్రహ్మం మొబైల్ నెంబర్ 9440796217 కు సమాచారం అందించాలన్నారు.

# చోరీ కేసులో నిందితుడు ఆరెస్టు

### రూ15లక్షల ఆభరణాలు స్వాధీనం : డిఎస్‌పి పల్లపురాజు

ప్రజాశక్తి - మాచర్ల

పలు చోరి కేసులలో నిందితుడిగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కందుల సత్యనారాయణను ఆరెస్టు చేసి, అతని నుండి రూ 15లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు గురజాల డిఎస్‌పి పల్లపురాజు తెలిపారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి పల్లపురాజు మాట్లాడుతూ తాళం వేసి ఉన్న ఇళ్ళల్లో దొంగతనాలు చేసే ముద్దాయిల సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. సిఐ శరత్‌బాబుకు అందిన సమాచారం మేరకు శుక్రవారం మార్కెట్ యార్డు దగ్గర సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టినట్లు వివరించారు. అదే సమయంలో పోలీసులను చూసి ఆటో దిగి పారిపోతున్న కందుల సత్యనారాయణను అదుపులోకి తీసుకోని

విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో సత్యనారాయణ మాచర్ల, వినుకోండ, మార్కపురం పట్టణాలలో తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనాలు చేస్తానని తెలిపాడు. అతని వద్ద ఉన్న రూ 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హజరుపర్చనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఐ శరత్‌బాబు, ఎస్.ఐ సౌందర్‌రాజన్ సిబ్బంది పాల్గోన్నారు.

# ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేత : ఎడిఎ

ప్రజాశక్తి - మాచర్ల :ఆదివారం కూడ మాచర్ల పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఎడిఇ రామయ్య తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ శనివారం నాడు పట్టణంలోని మండాది రహదారి, ఎలోసికె ఏరియా, నెహ్రూనగర్, గుంటూరు రహదారిలో నూతన కరెంట్ పోల్స్, టవర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు పని చేసినప్పటికి పనులు పూర్తి కాలేదన్నారు. పనుల పూర్తి కానందున ఆదివారం కూడ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి మిగిలిన పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు.

# పిల్లల నడవడిపై తల్లిదండ్రులు పరిశీలన అవసరం

### ఎఎస్‌డబ్ల్యూఓ సుజాత కుమారి

ప్రజాశక్తి - మాచర్ల

తల్లిదండ్రులకు దూరంగా పాఠశాల, కళాశాల వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థుల నడవడికపైన తల్లిదండ్రులు నిశిత పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని వారి సహకారం ఉంటేనే పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దగలమని ఏ ఎస్ డబ్ల్యూ ఓ టీవీ సుజాత కుమారి అన్నారు. శ్రీశైలం రోడ్డులోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుజాత పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు హాజరైన తల్లిదండ్రుల ఉద్దేశించి ఆమె మాట్లాడారు. హాస్టల్ వార్డెన్లు కబురు పెట్టినప్పుడు పేరెంట్స్ కమిటీ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని కోరారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే వార్డెన్లు టీచర్లు పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి వీలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కే బి ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుల్లయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పొలేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE NARASARAOPET**
**I.P.NO:08/2023**

Between:
Dulipalla Srikanth ...Petitioner
Vs
1.Bhavanam Suresh Reddy
2.Upputuri Aravind
3.Sudulaguntla Srikanth
4.Karri Rama Rao
5.Chintapalli Ashok
6.Kasindala Madan Mohan
7.Kommineni Ramababu
8.Sudulaguntla Hanumantha Rao
9.Mukkapati Koteswara Rao
10.Indlamuri Veeranjaneyulu
11.Vajja Rajendra Prasad
12.Indlamuri Anjaneyulu
13.Sudulaguntla Chennakesava Swamy
14.Mukkapati Gopinath
15.Kasindala Haribabu
16.Satuluri Bhaskar
17.Kandula Subba Reddy
18.Daruvuri Amaranath
19.Bandlamudi Koteswara Rao
20.Kandula Prudhvi
21.Kandula Venkateswarlu
22.Dhulipalla Rama Krishna
...Respondents

పై నెంబరు ఐ.పి దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్ 1 నుండి 22 మందిపై ఐ.పి దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను ఇన్‌సాల్వెన్సీగా డిక్లేర్ చేయవలసినదిగా కోరివున్నాడు. సదరు ఐ.పిలో చూపబడిన రెస్పాండెంట్ నెం.9 కి ఎన్నిసార్లు బత్తాకట్టిననూ ఉండికూడా తీసుకొని వుండలేదు. ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనుట లేదు. అందువలన శ్రీకోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద ఈ పేపరు పబ్బికేషను ద్వారా పబ్లికేషను యివ్వమని శ్రీకోర్టు వారు ఆర్డరు యిచ్చివున్నారు. శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ పబ్లికేషను యివ్వటం జరిగినది. యిందులోని పై 9వ రెస్పాండెంట్ వారికి ఏమైనా ఆక్షేపణలు వున్నచో మీరు కాని, మీ తరపు లాయరు గారి గాని హాజరై ది.21-12-2023 తేదీన మీ ఆక్షేపణలు ఉదయం గం.10-30 ని.లకు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

**శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో**

వాయిదా తేది:21-12-2023
ఉదయం గం. 10-30 ని॥లకు

**S.Srinivasa Rao,**
**M.Srinivasa Rao,**
**Sk.Afijunnisha,**
**Advocates,**
**Narasaraopet, Cell:9440219852.**

**IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE NARASARAOPET**
**I.P. NO.87/2023**

Between:
Pula Rama Rao ...Petitioner
And
1)Bollu Bhuvaneswararao
2)Thiruveedhi @ Thiruveedula Vijaykumar
3)Gude Prasannanjaneyulu
4)Doddi Maha Lakshmi
5)Doddi Pedda Sreenu
6)Doddi Kotaiah
7)Katari Nagendramma
8)Bhoomireddy Konda Reddy
9)Divvela Suresh
10)Grandhe Jagadeesh
11)Grandhe Hymavathi
12)Dhupam Nageswara Rao
13)Virigineni Narayana
14)Gude Ramaiah
15)P.M Yogeswara Rao
16)Koritala Seshaiah
17)Rajolu Srinivasarao
18)Vutukuri Venkata Basaveswara Rao
19)Arvapalli Srinivasa Rao
20)Gogulapati Saidulu
21)Galam Yedukondalu
22)Doddi Suresh
23)Kothuri Srinivasarao ...Respondents

పై నెంబరు ఐ.పి దావాలో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్స్ పై ఐపి దాఖలు చేసి సదరు పిటిషనర్‌ను ఇన్సాల్వన్సీగా డిక్లేర్ చేయమని కోరియున్నాడు. సదరు ఐపిని చూపబడిన రెస్పాండెంట్స్ కానీ, ఇంకా ఇతరులకు ఎవరికైనా ఐపి దావా విషయం తెలిసి ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.28-12-2023 తేదిన ఉదయం 10-30 గం.లకు మీరు(రెస్పాండెంట్లు) గాని, మీ న్యాయవాది గాని హాజరు కాబడి మీ ఆక్షేపణలను తెలియపరచుకోనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)**

వాయిదా తేది:28-12-2023
ఉ.గం॥ 10-30 ని॥లకు
నరసరావుపేట,

**సింధుకూరి శ్రీనివాసరావు,**
**ఎస్.కె.ఆఫిజున్నిసా,**
**యమ్.శ్రీనివాసరావు,**
**అడ్వకేట్స్, నరసరావుపేట.**

**దావా సమను(ఆర్డర్ 5 రూల్ 1 అండ్ 5)**
**మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్. 11/2021**

షేక్ అక్బర్ అలి ......... ప్లైంటిఫ్
వర్సెస్
షేక్ నజీరుద్దీన్ మరియు ఇతరులు ఐదుగురు .... డిఫెండెంట్స్

**టు,**
**5వ డిఫెండెంట్**
అబ్దుల్ రహిమాన్, తండ్రి: అబ్దుల్ జబ్బార్
వయసు: 57 సం॥లు, ముస్లిం, వ్యాపారం
నివాసం: పెద్దచెరువు, మహాలక్ష్మీనగర్, 13వ లైన్ నరసరావుపేట టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావా ప్లైయింట్ షెడ్యూల్ ఆస్తి భాగ పంపకాల నిమిత్తం వాది మీపైన పై కోర్టులో దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై మీకు దావాసమన్లు పలుపర్యాయములు పంపగా అవి మీకు ముట్టని కారణం చేతపేపరు దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 27-12-2023వ తేదీ ఉదయం10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ జేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**మార్కాపురం** **పి.బాలరంగారెడ్డి**
**వాయిదా: 27-12-2023** **న్యాయవాది,**
**మార్కాపురం**
**సెల్: 9440250869.**

**మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.A.No.76/19 in E.P. No.22/18 in OS 266/14**

Between:
Pallaprolu Anuradha
...Petitioner/DHR/Plaintiff
And
Yerramsetty Janakamma & Others
...Respondents

To
Yerramsetty Satyanarayana,
S/o Yerramneni Sambasiva Rao,
Budampadu Village, Guntur Rural Mandal,
Guntur District.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కాన మీరు ది.02-01-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.ల లగాయితు పై కోర్టు నందు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

వాయిదా: ది.02-01-2024

**గాదంశెట్టి రామకృష్ణ,**
**పిటీషనర్/ DHR తరపు న్యాయవాది,**
**మంగళగిరి,**
**సెల్ నెం.9848504078**

**మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో**
**ఐ.పి. నెం. 82/2023**

బిట్వీన్ :
షేక్ అబ్దుల్ ఖాదిర్ .... పిటీషనర్
అండ్
కందిపాటి అనిల్‌చౌదరి అండ్ అదర్స్ ... రెస్పాండెంట్స్
1) కందిపాటి అనిల్ చౌదరి 2) విశ్వనాధుని ఫణిశేఖర్ 3) మండలపు ఈశ్వరనాయుడు 4) బాణాల కృష్ణవేణి 5) సరంపాటి పద్మ 6) షేక్ సజ్జ 7) పి.వెంకన్న 8) షేక్ గౌస్‌బాషా 9) దక్కుపాటి వినోద్‌కుమార్ 10) షేక్ ఖాజా మొహిద్దీన్ శిష్టి 11) అడపా అశోక్ 12) షేక్ రఫీ 13) షేక్ అక్బర్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్లకు ఇవ్వవలసిన బాకీ డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఉండి పై నెంబరు రెస్పాండెంట్లపైన ఐ.పి. దావా దాఖలు చేసియున్నాడు. ఈ ఐ.పి. దావాలో చూపబడిన రెస్పాండెంట్లు గాక పిటీషనర్ ఇంకా ఇతరులకు ఎవరికైనా డబ్బు బాకీ వున్న యెడల పై కోర్టువారి ఎదుట ది. 27-12-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

**ఎస్.జి.ఎస్.పి.నాగేశ్వరరావు**
**అడ్వకేట్, నరసరావుపేట**

# డిమాండ్లను అంగీకరించే వరకూ సమ్మె

క్రోసూరు

చిలకలూరిపేట

**అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 5వ రోజుకు చేరింది పలు శిబిరాల వద్ద కళ్లకు గంతలతో నిరసన తెలపగా మరికొన్ని చోట్ల నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. సమ్మెకు టిడిపి, జనసేన, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీలతోపాటు వివిధ సంఘాలు సంఘీభావం తెలిపాయి. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి న్యాయమైన అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించాలని నాయకులు డిమాండ్ చేశారు. అప్పటి వరకూ సమ్మె కొనసాగించాలని, తమ మద్దతు ఉంటుందని పిలుపునిచ్చారు.**

వినుకొండ

పిడుగురాళ్లలో పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాశక్తి - క్రోసూరు**

ఇంటి తాళాలు పగలగొట్టిన వారిని దొంగలంటారని, ప్రభుత్వం తన కార్యాలయాల తాళాలను తానే పగలకొట్టుకోవడాన్ని ఏమంటారో రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నామని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ అన్నారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బస్టాండ్‌లో సమ్మె శిబిరాన్ని ఆంజనేయ నాయక్ శనివారం సందర్శించి మాట్లాడారు. తెలంగాణ కంటే జీతం రూ.వెయ్యి అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీని జగన్‌మోహన్‌రెడ్డి గుర్తు తెచ్చుకోవాలన్నారు. అంగన్వాడీలు ఎన్నో పోరాటాలు చేసి తమ సమస్యలను పరిష్కరించుకున్నారని, ఎన్నో ప్రభుత్వాల మెడలు వంచారని అన్నారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకుంటే వైసిపి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అనంతరం సిఐటియు బెల్లంకొండ మండల కార్యదర్శి పుల్లారావు మాట్లాడారు. యుటిఎఫ్ నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ సిపిఎస్ విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఎలా మోసం చేశారో అంగన్వాడీలనూ అదేవిధంగా ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. అంగన్వాడీలు రాజీ పడకుండా పోరాడాలని, తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఇదిలా ఉండగా అంగన్వాడీలు సమ్మె శిబిరంలో కళ్లకు గంతలతో నిరసన తెలిపారు.

**ప్రజాశక్తి - చిలకలూరిపేట**

స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని సమ్మె శిబిరాన్ని వివిధ సంఘాల నాయకులు సందర్శించి అంగన్వాడీలకు తమ సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి మాట్లాడుతూ పాలకుల మెడలు వంచి డిమాండ్లను అంగీకరించే వరకూ అలుపెరుగని ఉద్యమం చేయాలన్నారు. అందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించి అంగన్వాడీలను ఉత్సాహ పరిచేలా పాటలు పాడారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టినంత మాత్రన భయపడి విధుల్లోకి వెళ్లేవారు ఎవరూ లేరని, సమ్మె కొనసాగి తీరుతుందని చెప్పారు. అంగన్వాడీల పోరాటానికి తాము పూర్తి మద్దతుగా ఉంటామన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రి మాట్లాడుతూ తాము ఐదు రోజుల నుండి సమ్మె చేస్తున్నా ఈ విషయం సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెలియదనడం ప్రభుత్వ పాలనా తీరుకు నిదర్శనమని మండిపడ్డారు. మద్దతు తెలిపిన వారిలో వివిధ సంఘాల నాయకులు షేక్ సుభాని, బ్రహ్మస్వాములు, పి.బాషా, పి.సుమలత, ప్రసన్న, సుభాని, పి.వెంకటేశ్వర్లు, ఎం.విల్సన్, ఎస్.బాబు ఉన్నారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీలు నల్ల బ్యాడ్జీలు ధరించి మున్సిపల్ కార్యాలయం వరకు మౌన ప్రదర్శన చేశారు. మున్సిపల్ మేనేజర్ నగినా సుల్తానాకు వినతిపత్రం ఇచ్చారు. అంగన్వాడీ నాయకులు కె.రమాదేవి, శారదా, పద్మ, పరిమళ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - వినుకొండ**

పట్టణంలోని సురేష్ మహల్ రోడ్డులో అంగన్వాడీల సమ్మె శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా అక్కడే వంటావార్పు చేశారు. వీరికి మద్దతుగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ సమ్మె ప్రాథమిక హక్కని, అయితే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గు చేటని విమర్శించారు. పలు దఫాలుగా చర్చలు సఫలం కాని నేపథ్యంలోనే అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారనే పాలకులు గమనించాలని కోరారు. అంగన్వాడీలు అడుగుతున్నది గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలునేనని చెప్పారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, సిఐటియు, ఇతర రాజకీయ పార్టీలు, సంఘాల అండ ఉంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఐక్యంగా పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. బెదిరిఒపులకు ఎవరూ లొంగొద్దన్నారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు యు.రాము సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, నాయకులు ఎ.ఆంజనేయులు, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, లక్ష్మీ ప్రసన్న, ఎఐటియుసి నాయకులు ఆర్.వందనం, కె.మల్లికార్జున, శారమ్మ, టిడిపి నాయకులు ఎం.హనుమంతరావు ఉన్నారు.

**ప్రజాశక్తి-అచ్చంపేట**

సమ్మెలో భాగంగా అంగన్వాడీలు స్థానిక మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలిచ్చారు. ఎంపిడిఒ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. టి.ఆంజనేయులు మాట్లాడారు.

**ప్రజాశక్తి-ఈపూరు**

ఈపూరు, బొల్లాపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. సిఐటియు నాయకులు మేడికొండ దేవసహాయం మాట్లాడారు. కొచ్చర్లలో అంగన్వాడీ కేంద్రాలకు సూపర్‌వైజర్లు తాళాలు పగలగొట్టి తెరిచారని, వాటిని ఎలా నిర్వహిస్తారో చూస్తామని హెచ్చరించారు.

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

సమ్మెలో భాగంగా అంగన్వాడీలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలలను పగలగొట్టడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన చేశారు. తాళాలు పగలగొట్టిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్బంధాన్ని విడనాడి అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించాలని కోరారు. లేకుంటే సమ్మె మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమణి మాట్లాడుతూ ఆదివారం సెంటర్ పరిధిలో పిల్లలు, లబ్ధిదార్లతో నిరసన తెలుపుతామని, సోమవారం గురజాల ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపడతామని చెప్పారు. అంగన్వాడీలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమ్మె శిబిరంలో అంగన్వాడి వర్కర్స్ శివరంజని, కవిత, వెంకటరమ, భ్రమరాంబ, నాగలక్ష్మి, పద్మ, వరలక్ష్మి, సువర్ణ రాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-దాచేపల్లి**

గురజాలలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట కళ్లకు గంతలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నాయకులు దేవకుమారి మాట్లాడుతూ ఆదివారం అంగన్వాడీ కేంద్రాల వద్ద పిల్లలు, లబ్ధిదార్లతో నిరసన, సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపడతామన్నారు. సమ్మెలో రత్నం, రాధా, సుమతి, షేక్ సైదాబీ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నివాళులర్పించారు.

**ప్రజాశక్తి - అమరావతి**

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం ఐదో రోజు కొనసాగింది. శిబిరాన్ని సందర్శించిన సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని, బెదింపులు మానుకోవాలని కోరారు. కేంద్రాల తాళాలు పగలగొట్టడం దొంగలు చేసే పనిగా అభివర్ణించారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను విస్మరించిన జగన్‌మోహన్‌రెడ్డి.. తమ ప్రభుత్వం అంతా చేసిందంటూ చర్చల సందర్భంగా పదేపదే చెప్పడం, అబద్ధపు ప్రచారాలు చేసుకోవడాన్ని తిప్పికొట్టాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించే వరకూ సమ్మెను కొనసాగించాలన్నారు. సమ్మె శిబిరాన్ని టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు నాయకులు సందర్శించి అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు, జనసేన నాయకులు ఆర్.సత్యనారాయణ, ఎస్.గోపికృష్ణ, టిడిపి నాయకులు బి.వెంకటేశ్వరరావు, కె.వసంతరావు, షేక్ జానీ, సిహెచ్.శౌరి, సుందర్‌రావు, బాబు, యువజన కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గంటా గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాజీ, జి.తిరుపతరావు, బి.గోపి మద్దతు తెలిపారు.

ఇదిలా ఉండగా వైకుంఠపురంలోని అంగన్వాడి కేంద్రం తాళాన్ని అధికారులు పగలగొట్టారు. కేంద్రంలోని సరుకులు, రికార్డులను సచివాల సిబ్బందికి అందించారు. అనంతరం కొత్త తాళం వేయడంతోపాటు కేంద్రాలను నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

**ప్రజాశక్తి - మాచర్ల**

స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని టిడిపి, జనసేన నాయకులతో కలిసి తెలుగు యువత రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. 48 ఏళ్లుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు విశేష సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. వారి డిమాండ్లు న్యాయమైనవని, వాటిని అంగీకరించాలని కోరారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, జనసేన సమన్వయకర్త బి.రామాంజనేయులు, కార్యదర్శి పి.హరి, నాయకులు బి.శ్రీనివాసరావు, మంజుల ఆంజి, భవాని శంకర్, సిహెచ్.హరిబాబు, మల్లయ్య, క్రిష్ణ, శ్రీనివాసరావు, సాంబశివరావు, జ్యోతి, ఆంజి ఉన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మీ, శివపార్వతీ, జిజి భాయ్, రహేనా, చంద్రకళ, లీలావతి, వెంకటరమణ, నాగలక్ష్మీ, రాధ, హైమవతి పాల్గొన్నారు.

దాచేపల్లి

అచ్చంపేట

అమరావతి

మాచర్ల

ఈపూరు

# అంగన్వాడీలకు అన్యాయంచేస్తే చూస్తూ ఉరుకోం

## పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు - సమ్మె శిబిరాలకు వెల్లువెత్తుతున్న మద్దతు

**సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు గుంటూరు జిల్లాలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ తామూ అండగా ఉంటామని తెలియజేస్తున్నారు.**

**ప్రజాశక్తి-తాడేపల్లి**

తాడేపల్లిలో కొనసాగుతోంది. సమ్మె శిబిరంలో కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. వీరికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, టి.బక్కిరెడ్డి, సిపిఐ నాయకులు టి.వెంకటయ్య మద్దతు తెలిపారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, మాణిక్యామ్మ, సిహెచ్ సరళ, మధులత, కె. సబిత పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మంగళగిరి**

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె శనివారం నాటికి ఐదో రోజు చేరింది. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో సమ్మె శిబిరాన్ని సూర్యారావు సందర్శించి మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రికి మాట రావడం లేదని అన్నారు.కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెంగయ్య, ఎం రవి, ఈమని అప్పారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు జై శివ భవన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, నాయకులు కె స్వాతి, తిరువీధుల కిరణ్ మద్దతు తెలిపారు.

మంగళగిరిలో మాట్లాడుతున్న ఎం సూర్యారావు

**ప్రజాశక్తి - తుళ్లూరు**

తుళ్లూరులో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంగన్వాడీలు కళ్లకు గంతలు కట్టుకుని అంగన్వాడీలు, సహాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత, కరీమూన్, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని మండిపడ్డారు. అంగన్వాడీల సమ్మెకు తాడికొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చిలకా విజయ్‌కుమార్, జనరల్ సెక్రటరీ వెలగలేటి కోటేశ్వరరావు, నాయకులు పువ్వాడ సాంబశివరావు మద్దతు తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పురి నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు.

**ప్రజాశక్తి - పొన్నూరు రూరల్**

పొన్నూరులో అంగన్వాడీల దీక్షలకు మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి రాజారావు, మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జిఎస్ రాయల్, పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు, ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ భాషా తదితరులు మద్దతు తెలిపారు.

**ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు**

ప్రత్తిపాడు మండల కేంద్రంలో అంగన్వాడీ నిరవధిక సమ్మె శిబిరములో నాయకుల నగరాజుకుమారి, కుసుమ, సుభాషిని,కరిమూన్, వనజ తదితరులు నాయకత్వం వహించారు. వట్టిచెరుకూరు సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు ప్రసంగించారు. మండల కార్యదర్శి జి నాగరాజు, శ్రీలక్ష్మీ అనురాధ, ధనలక్ష్మి నాయకత్వం వహిం చారు.

**ప్రజాశక్తి - కొల్లిపర**

అంగన్వాడీల, ఆయాల న్యాయ మైనకోరికలు ప్రభుత్వము నెరవేర్చే వరకు పోరాటం ఆగదని సిపిఎం సీనియర్ నాయకులు ములక శివసాంబిరెడ్డి శనివారం అంగన్వాడీలు చేస్తున్న నిరావధిక సమ్మెకు మద్దతు తెలిపారు అనంతరం కొల్లిపర మండలం తూములూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని అధికారులు తెరిచేందుకు ప్రయత్నించగా ఆయన కేంద్రానికి అడ్డంగా పడుకుని నిరసన తెలిపారు.

**ప్రజాశక్తి-పెదకాకాని రూరల్**

ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రశ్నిస్తే విపక్షాల మీద వ్యతిరేకించిన ఎంప్లాయీస్ మీద అణచివేత ధోరణిలో వ్యవహరించడం సరికాదని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరులో దీక్షలకు ఆయన మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయపరమైన కోరికలను పరిష్కరించాలన్నారు.సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వై నేతాజీ, గ్రామ ఉప సర్పంచ్ మురళీ కృష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు.

**ప్రజాశక్తి - ఫిరంగిపురం, తాడికొండ**

ఫిరంగిపురంలో కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని అంగన్వాడీలు నిరసన తెలిపారు. దీక్షలకు మద్దతు తెలిపి సిపిఎం జిల్లా నాయకులు బైరగాని శ్రీనివాసరావు ప్రసంగించారు.తాడికొండలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు కళ్ళకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.

**ప్రజాశక్తి-తెనాలి రూరల్**

రాజకీయ నాయకులు తో పాటు పలు ప్రజా సంఘాల ప్రతినిధులు సమ్మె శిబిరాన్ని పరామర్శించారు. వీరితో పాటు సిఐటియు తన పూర్తి మద్దతు తెలిపింది. సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమ్మెలో ఆర్టిసి రిటైర్డ్ యూనియన్ తెనాలి అధ్యక్షుడు ఎస్ఎస్ ప్రసాద్ రాష్ట్రబిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు, అంగన్వాడీ, ద్వాక్ర సంఘాల పార్లమెంటరీ, జిల్లా అధ్యక్షురాలు ఎస్కె జానీ బేగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చందు సాంబశివుడు తదితరులు మద్దతు ప్రకటించి ప్రసంగించారు. చిన్నారుల లాలన చూసే అమ్మలాంటి అంగన్వాడీలకు అన్యాయం జరిగితే సహించబోమని స్పష్టంచేశారు. ఉద్యమాలు చేయకపోతే ప్రభుత్వం దిగిరాదన్నారు. కార్యక్రమంలో సిఐటియు తెనాలి నాయకులు హుస్సేన్ వలి, ఆర్టీసీ రిటైర్డ్ సంఘం నాయకులు కన్నెగంటి శివశంకరరావు, అజాద్, జి రవీంద్ర, టిడిపి నాయకులు రమాదేవి, బిసి సంఘం నాయకులు జె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

పెదనందిపాడులో అంగన్వాడీల సమ్మెకు టిడిపి సీనియర్ నాయకులు రావి శివరామ కృష్ణయ్య, దివ్వి నాగరాజు, చెన్నుపాటి సురేంద్ర తదితరులు మద్దతు తెలిపారు. కాకుమానులో అంగన్వాడీలు కేంద్రాల తాళాలు పగులగొట్టవద్దని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వీరి దీక్షలకు యూనియన్ గౌరవ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు తదితరులు మద్దతు తెలిపారు.

**ప్రజాశక్తి - చేబ్రోలు**

చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద మెయిన్ రోడ్డుపైన అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. యూనియన్ మండల కార్యదర్శి శేష రత్నకుమారి మాట్లాడుతూ తాళాలు కావాలని అడిగే అధికారులు, సమస్యల గురించి మాట్లాడకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలని సూచించారు. తాళాలు తీసుకున్న సెంటర్లో పిల్లలను తీసుకురాకపోగా చిన్నపిల్లలను బరువులు చూశా వేయింగ్ మిషన్స్, ఇతర సరుకులకు ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**ప్రజాశక్తి-దుగ్గిరాల :**దుగ్గిరాలలో అంగన్వాడీలు స్థానిక తహసీల్దార్ కే మల్లేశ్వరి వినతి పత్రాన్ని ఇచ్చారు. అంతకుముందు తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి మానవహారంగా ఏర్పడి తమ హక్కులు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లోకం భాస్కరరావు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షుడు జెట్టి బాలరాజు, పి జయ సరస్వతి మీనా సునీత నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరులో

తాడేపల్లిలో

తెనాలిలో

తుళ్లూరులో

తుళ్లూరులో టిడిపి మద్దతు

తాడికొండలో

ప్రత్తిపాడులో

పెదకాకానిలో

చేబ్రోలులో

దుగ్గిరాలలో

పెదకాకానిలో

ఫిరంగిపురంలో

పెదనందిపాడులో

కాకుమానులో

పొన్నూరులో

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అచ్చంపేట

యుటిఎఫ్ యూనియన్ నాయకులు చేయబడి ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాన్ని అచ్చంపేట మండల ఎంఈఓ నరసింహారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా సులభతరంగా ఉంటుందని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అన్నారు. యుటిఎఫ్ నాయకులు దీనిని ముద్రించారని చెప్పారు. మండలంలోని ప్రతి జడ్పీ స్కూల్ కు ఉచితంగా పంపిణీ చేసినట్లు అచ్చంపేట యూనియన్ అధ్యక్షులు ఎ. వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం మెటీరియల్ బుక్స్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, టి సౌర్ రెడ్డి, శ్రీలక్ష్మి, షేక్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులతో పట్టణ సిఐ ప్రభాకరావు

## బ్యాడ్మింటన్ ఫ్రెండ్లీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక వావిలాల ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ పవర్ గేమ్ను పట్టణ సీఐ ప్రభాకరావు శనివారం ప్రారంభించారు. క్రిస్మస్ నేపథ్యంలో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్టు రాఘవరెడ్డి తెలిపారు.ఫ్రెండ్లీగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ కు 20 జట్లు పాల్గొంటాయని , గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు.కార్యక్రమంలో ప్రముఖుల వైద్య నిపుణులు డాక్టర్ జి. శ్రీధర్, చందు రవి, సుబ్బయ , బాబావలి, మధు , వెంకట్, తిరుపతిరావు, కిరణ్, జగదీశ్, ల్యాబ్ బాషా ఉన్నారు .

## పంటలను పరిశీలించిన ఏడిఏ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని ముప్పాళ్ల,గోళ్ళపాడు గ్రామాలల్లోని మొక్కజొన్న,పసుపు,మినుము,మిరప పొలాలను జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ బి.శివకుమారి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్నలో విత్తన శుద్ధి చేసుకోవటం ద్వారా 20 రోజుల వరకు కత్తెర పురుగు పంటకు ఆశించదన్నారు.మొక్కజొన్న వేసే వాళ్ళు ఉంటే తప్పనిసరిగా సియంట్రినో పోల్ ప్లస్ తాయోంథాక్స తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు.దీని వలన విత్తిన 20 రోజులలో వచ్చే కత్తెర పురుగును రాకుండా నివారించవచ్చని తెలిపారు. కత్తెర పురుగు వచ్చి ఇప్పటికే కనిపిస్తూ ఉంటే ఇమమెక్టిన్ బేంజోయాట్ (ప్రోక్లిన్) ని స్ప్రేను మొక్క మొవ్వలో పడేటట్లుగా స్ప్రే చేయాలన్నారు. పంటల పరిశీలనలో మండల వ్యవసాయ అధికారిణి ఎం.అరుణ పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21 నుండి జరిగే సమ్మెను తెలియజేస్తూ పారిశుద్ధ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలో సమ్మె నోటీసు మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ రమాదేవికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు ఇలాంటి పనులు లక్ష రూపాయలు వేతనం ఇచ్చిన ఎవరు చేయలేరని తాను అధికారంలోకి వస్తే కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,పారిశుధ్య కార్మికులకు ఉరితాడుగా మారిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని తదితర డిమాండ్లను ఈ నెల 20వ వ తేదీ వరకు పరిష్కరించని పక్షంలో 21వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కె. సీతారామయ్య,మొగిలి ప్రతాప్, పి.సురేంద్ర,ఎ. ఆంజనేయులు,కె.సుజాత,లక్ష్మి,మొగిలి నాగయ్య, జి.నాగేశ్వరరావు, బి.అనిల్ పాల్గొన్నారు.

శానిటరి ఇన్స్పెక్టర్ రమాదేవికి సమ్మె నోటీసు అందజేస్తున్న సిఐటియు నాయకులు

## 'క్వారీ కార్మికులకు వైసిపి అండగా ఉంటుంది'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

భట్టిలలో పనిచేసే సున్నపు కార్మికులకు క్వారీ కార్మికులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని పిలుట్ల రోడ్డులోని విజ్ఞేశ్వర క్వారీ వర్కర్స్ అసోసియేషన్ నిర్వహించిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 రోజులుగా క్వారీ కార్మికులు కూలిరేట్లు పెంచాలంటూ నిర్వహిస్తున్న నిరసనకు తాము అండగా ఉన్నామని, క్వారీ యాజమాన్యాలతో మాట్లాడి ఇరువురికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా కూలి రేట్లు పెంచామని చెప్పారు. ఎంతోమంది కార్మికులు గతంలో చిన్నపాటి ఇల్లు నిర్మించుకొని ఎటువంటి గుర్తింపు లేకుండా నివసిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చాక వారికి పొజిషన్ సర్టిఫికెట్లు అందించి వారికి భరోసా కల్పించామన్నారు. రానున్న రోజుల్లో బైపాస్ పూర్తి అయ్యాక ఈ ప్రాంతంలో భూమి రేట్లు మరింత పెరుగుతాయని, ఈ ప్రాంతంలోని కార్మికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు క్వారీ యాజమాన్యం కాసు మహేష్ రెడ్డికి సత్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త సుబ్బారావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమర మంగమ్మ వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు చింతా రామారావు, మండల అధ్యక్షులు చల్లా పిచ్చిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి గఫర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞేశ్వరక్వారీ వర్కర్స్ అసోసియేషన్ నిర్వహించిన అభినందన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు

రక్తదాన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

## రక్తదానంపై ప్రజలు అపోహలు వీడాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

రక్తదానం పట్ల ప్రజలు అపోహలు వీడి పూర్తి అవగాహనా కలిగి ఉండాలని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక ఏరియా వైదశాలలో వైద్యులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాలొన్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేయనున్న మెగా రక్తదాన శిబిరం నిర్వహణపై వైద్యులతో, అబివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్షించారు. సకాలంలో అవసరమైన రోగులకు సకాలంలో రక్తం అందకపోవడంతో మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రజల్లో అవగాహనా రాహిత్యంతో ముందుకు రాకపోవడంతో అకాల మరణాల సంఖ్య పెరిగిపోతున్నాయని, రక్తదాతలు ముందుకు వస్తే ఎన్నో కుటుంబాలు ఆనందంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా రక్తనిధి కొరతతో గర్భిణీల మత్యువాత పడుతున్నారు. వైసిపి, రెడ్క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా రక్త దాన శిబిరన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు .

## వైసిపికి రాజకీయ ముగింపు

### మాజీ ఎమ్మెల్యే యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ రాష్ట్రంలో నిర్వహించిన యువగళం పాదయాత్ర ముగింపునకు చేరుకుంటోందని, ఈ సందర్భంగా డిసెంబర్ 20న ఏర్పాటు చేసే ముగింపు సభ వైసిపికి రాజకీయ ముగింపు పలుకుతుందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయని, వైసీపీ ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి ధనార్జనే ధ్యేయంగా అవినీతికి పాల్పడుతూ అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. పిడుగురాళ్ల పట్టణంలో 150 సంవత్సరాల చరిత్ర గల పీర్ల చావిడి స్థలాన్ని కబ్జా చేసేందుకు వైసిపి నాయకులు కుట్ర చేస్తున్నారని దాని అడ్డుకుంటామని అన్నారు.

## మూడు తరాలుగా రాజకీయాల్లోనే ఉన్నాం

### మల్లెల రాజేష్నాయుడు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నుండి ఎవరు పోటీ చేసినా తాము ధీటుగా ఎదుర్కొంటామని వైసిపి చిలకలూరిపేట ఇన్ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరస్తు పంక్షన్ హాలులో వైసిపి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి కొత్తగా రాలేదని తన కుటుంబం మూడు తరాలుగా రాజకీయాల్లోనే ఉందని చెప్పారు. తన తాతయ్య మున్సి పల్ చైర్మన్గా, వైస్ చైర్మన్గా, కొమ్మరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడుగా పని చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తన తండ్రి మల్లెల సత్యనారాయణ కౌన్సిలర్గా అత్యధిక మెజా ర్టీతో గెలిచారన్నారు. హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసి 24 గంటల పాటు ప్రజ లకు అందుబాటులో ఉంటానన్నారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 23, 24 తేదీల్లో రోబోటిక్స్ వర్క్ షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాత సాయి తిరుమల కళాశాలలో కృష్ణవేణి కళాశాలల డైరెక్టర్ల ఆధ్వర్యంలో కె-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 23, 24 తేదీల్లో 2 రోజుల పాటు పరిచయ వేదిక, ఆట,పాట చదువు సంధ్య కార్యక్రమం 'ఉన్నతి' నిర్వహిస్తున్నట్లు కె-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ నాతోని వెంకటేశ్వర్లు కోరారు.ఈ సందర్భంగా శనివారం కెరిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ లో 'ఉన్నతి' కార్యక్రమం పై ప్రచురించిన కరపత్రాలను ప్రిన్సిపల్ ఎం. మల్లేశ్వరి, అకడమిక్ డైరెక్టర్ కల్నల్ వాసిరెడ్డి రవి శంకర్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాతాని మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు, 'ఉన్నతి' కార్యక్రమం చక్కటి వేదిక కానుందని, తల్లిదండ్రులు, చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రోబోటిక్స్ వర్క్ షాప్,24న ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ కార్యక్రమాలు ఆటల పోటీలు 100, 50 మీటర్ల పరుగు పందెం, మాస్టర్ అండ్ మిస్, మెహందీ రంగోలి పోటీ పెయింటింగ్ పోటీలతోపాటు మరిన్ని ఆహ్లాదకరమైన కార్యక్రమాలు, ఫాస్ట్ ఫుడ్ స్టాల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉచితంగా పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని సూచిచారు. మరిన్ని వివరాలకు 9000592020, 7400286394 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాతాని,వాసిరెడ్డి తదితరులు

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి- నాదెండ్ల

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పల్నాడు జిల్లా, పరిధిలోని నాదెండ్ల మండలం, జంగాలపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని, స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్థానిక అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఏవిధంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ హనుమంతరావు, వైసీపీ ఇంచార్జ్ చిరంజీవిలకు పూల బొకే లు అందజేస్తున్న వ్యాపారస్తులు

## స్టాపర్లను తొలగించాలని వ్యాపారుల వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు స్టాపర్లను ఏర్పాటు చేశారు. వీటిని తొలగించాలని కోరుతూ, శనివారం ఉదయం చిన్నపంజా వీధి లోని వ్యాపా రస్తులు పలువురు వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరం జీవిని కలిసి కోరారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు నివాసానికి గంజి చిరంజీవి వెళ్లిన నేపథ్యంలో వ్యాపారస్తులు చిరంజీవిని కలిశారు. ఇదిలా ఉండగా, ప్రజల సౌకర్యార్థమే పాత బస్టాండ్ వద్ద స్టాపర్లను ఏర్పాటు చేసినట్లు సిఐ మల్లికార్జునరావు తెలిపారు.

ఎన్జీరంగా గృహంలో నాబార్డ్ మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు

## నూతన పద్ధతులు పాటిస్తే వ్యవసాయంలో లాభాలు

ప్రజాశక్తి-పొన్నూరురూరల్

వ్యవసాయాన్ని లాభాల బాట పట్టించేందుకు నూతన వ్యవసాయ విధానాలను పాటించాలని నాబార్డ్ మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు అన్నారు. నిడుబ్రోలులోని ఎన్జీరంగా గృహానికి శనివారం ఆయన విచ్చేశారు. ఎన్జీ రంగా ట్రస్ట్ చైర్మన్ కిషోర్ బాబు అధ్యక్షతన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయం దండగ అన్న దాని నుండి వ్యవసాయాన్ని పండగలా అధిగ దిగుబడిని పెంచే విధంగా ఎన్నో నూతన పద్ధతులు మార్పులను రైతులు పాటించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయ విధానం ద్వారా భూమి వాతావరణ సమతుల్యాన్ని పాటించడంతోపాటు అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. ప్రాణ ధార ఫౌండేషన్ ను ఏర్పాటు చేయటం ద్వారా రైతులకు తగు సూచనలు ఇవ్వటంతో పాటు లాభాల బాట పట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయనకు ఎన్జీరంగా ట్రస్ట్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం జరిగింది.

ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ధూళిపాళ్ల నరేంద్ర

## డివిసి హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

మండల పరిధిలోని నంబూరు జండా చెట్టు దగ్గర పాత కల్యాణ మండపం ఆవరణలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డి వి సి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంను డివిసి హాస్పిటల్ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర ప్రారంభించారు. శిబిరంలో 560 మంది పేషెంట్ లకు వైద్య సేవలు మందులు ఉచితంగా అందజేశారు. హాస్పిటల్ మానేజింగ్ డైరక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ప్రతీ వారం పరిసర ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ , సిఒఒ, డాక్టర్ నవీన్ కరణం పాల్గొన్నారు.

# ఇన్నోవేటివ్ ఆలోచనలతోనే రాణింపు

ప్రజాశక్తి-ఎఎన్‌యు

నేటి ఆధునిక ప్రపంచంలో ఇన్నోవేటివ్ ఆలోచనలు ఉంటేనే ఏ రంగమైన ముందుకు సాగుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ కె.వి రావు అన్నారు. వర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ గ్లోబల్ ఎకానమీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఛాలెంజెస్ అండ్ స్ట్రాటజీస్ ఫర్ ఇంటర్నేషనల్ కాంపిటీటివ్ నెస్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు సెమినార్ డైరెక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న కె.వి. రావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వ్యాపారాత్మక ధోర ణికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, ఇంట ర్నెట్ ఆఫ్ థింగ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొ న్నారు. అయితే ఇన్నోవేటివ్ ఐడియాలతో ముందుకు సాగాల్సిన తరుణంలో వ్యాపారాల అభివృద్ధిని మూస పద్ధతిలోనే కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఆర్థిక రంగంబలోపేతం కష్టమవుతుందని అన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉందని పేర్కొన్నారు. ప్రపంచ విపత్తుగా మారిన కరోనా తరువాత నిదానంగా కోలుకుంటున్నా.. ఆర్థిక రంగానికి నూతన జవసత్వాలు తీసుకువచ్చేందుకు కొత్త కొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణల అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్లోబల్ ఎకానమీకి సంబంధించి మార్పులు వస్తున్న తరుణంలో విద్యార్థులు కూడా నూతన కరికులమ్, ప్రపంచ పోకడలకు తగ్గట్లుగా మెలకువలు పెంచుకోవాలన్నారు. మార్పులకు అనుగుణంగానే ఏదైనా సాధ్యం చేసుకునే వీలును పరిశీలించాలన్నారు. కొత్త కొత్త ఆలోచనల తో ముందుకు సాగాలని ప్రపంచ గమనంపై భారత ఆర్థిక స్థితిని బలోపేతానికి విద్యార్థులు నూతన ఆవిష్కరణ వైపు పయనించాలన్నారు. చీఫ్ ప్యాట్రన్ గా పాల్గొన్న ఏఎన్యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు వస్తూనే ఉన్నాయని దానికంటే ముందుగా దేశ అంతర్గత ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సదస్సు డైరెక్టర్ నాగరాజు మాట్లా డుతూ సదస్సుకు అనూహ్య స్పందన లభించిం దన్నారు. సదస్సులో రెక్టార్ ప్రొఫెసర్ పి .వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీ .కరుణ, సిడిసి డిన్ ప్రొఫెసర్ కె. మధుబాబు, కామర్స్ విభాగం అధ్యా పకులు ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, డాక్టర్ రత్న కిషోర్, డాక్టర్ కె. సుధీర్ కుమార్, డాక్టర్ జి.నాగరాజు, డాక్టర్ విష్ణు, చంద్రభాను రెడ్డి, డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కె.వి రావు

## విద్యుత్ పొదుపు ఉపకరణాల రూపకల్పనపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-తెనాలి

నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం ఎనర్జీ కన్జర్వేషన్ పై సదస్సు నిర్వహించారు. కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'రోల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ ఎనర్జీ' అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యవక్తగా వివిఐటి పూర్వ విద్యార్థి, బీహెచ్ఎల్ పవర్ సిస్టమ్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లీడ్ ఇంజనీర్ ఎం అశోక్ భూపతి కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ పొదుపుతో పాటు పర్యా వరణ హితమైన సాధనాల రూపకల్పనకు మంచి డిమాండ్ ఉందన్నారు. దానికి అనుగుణంగా పరిశ్రమలు మార్పు చెందుతున్నాయన్నారు. విద్యుత్ పొదుపునకు సంబంధించిన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారిం చటం ద్వారా మెరుగైన ఉపాధి పొందవచ్చునన్నారు. గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో హరిత సాంకేతికతపై ప్రజలు మక్కువ చూపుతున్నారని ఫలితంగా ఇంధనం ఆదావుతుందని చెప్పారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారి సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ఆధ్వర్యంలో అశోక్ భూపతి కుమార్ ను సత్కరించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, అకాడమిక్ డీన్ డాక్టర్ కె గిరిబాబు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏవి నరేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

అశోక్ భూపతి కుమార్ ను సత్కరిస్తున్న వివిఐటి యాజమాన్యం

## ఉర్రూతలూగించిన కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాలలో శనివారం కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి ఆధ్వర్యంలో విద్యార్థులకు డాన్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పోటాపోటీగా డాన్స్ ప్రదర్శనలు చేశారు. ఖరీదైన దుస్తులు, వివిధ రకాల వేషధారణలలో చేసిన నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డాన్స్ పోటీలకు కొరియోగ్రాఫర్స్ క్రేజీ శ్రీనివాస్, జి గాయత్రి, టి మౌనిక న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన పాటల పోటీలకు న్యాయ నిర్ణయతలుగా అధ్యాపకులు జ్యోతి, అనిల్ కుమార్ వ్యవహరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతా కాంత్ దాసరి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సి పల్ వి శేషగిరిరావు, వైస్‌ప్రిన్సిపల్‌పి.నాగశంకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణ టాకీస్ రోడ్డులోని మున్షీ మస్తాన్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె .సుబ్రహ్మ ణ్యం మాట్లాడుతూ క్లబ్ సభ్యులు సంకా తిరుమలరావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

## జాతీయ అడ్వంచర్ క్యాంపునకు నిర్మల ఫార్మశీ విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పాండగంలో ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు జరుగనున్న జాతీయ స్థాయి అడ్వంచర్ క్యాంప్‌నకు ఆత్మకూరు నిర్మల ఫార్మశీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ డి. నిర్మలజ్యోతి తెలిపారు. కళాశాల కు చెందిన బి.ఫార్మసి 4వ సంవత్సరం విద్యార్థి జి.సాయి నిరంజన్, ఫార్మా.డి 3వ సంవత్సరం విద్యార్థిని పి.రమ్యజ్యోతి ఎంపికయ్యారని తెలిపారు. ఈ క్యాంపులో మైనస్ రెండు డిగ్రీల చలిని తట్టు కుని పర్వతాలు అధిరోహించడం, నదులు దాటడం, భారతదేశ సంస్కృతీసంప్రదాయలపై తెలుసుకుంటారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ బి. పాముల రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జాతియ సేవా పథక సమన్వయకర్త ఆర్ నరసింహ నాయక్, ప్రొగ్రామ్ ఆఫీ సర్ రేఖా నరేష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంహెచ్‌ఒ డాక్టర్ హెలెన్ నిర్మల

## కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘ పరిధిలోని డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించబోయే కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేపై శనివారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల పారామెడికల్ సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 27 నుంచి వచ్చే ఏడాది జనవరి 12వతేదీ వరకు సర్వే జరుగుతుందన్నారు. సర్వేలో ప్రాథమికంగా అను సరించాల్సిన విధానాలను చర్చించినట్లు చెప్పారు. కార్య క్రమంలో లెప్రసి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి ఎ చంద్రమౌళి, హెల్త్ విజిటర్ డి విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవనలో శనివారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 35వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాంధీ పార్క్ పున:ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు
ఇటీవల తుపాను వల్ల మూసివేసిన గాంధీ పార్కును తిరిగి నేటి నుండి పున:ప్రారంభిస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్క్‌లో తాగునీరు అందు బాటులో ఉంచామని, మహిళలు, పురుషులకు వేర్వేరుగా టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామని కమిషనర్ తెలిపారు.

## గ్రూప్-1, 2 పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు
ఎపిపిఎస్‌సి గ్రూప్-1, గ్రూప్-2 నియామక ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.మధుసూదనరావు ఒకప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వంద మంది అభ్యర్థులకు ఈనెల 27వ తేదీ నుండి 50 రోజులపాటు ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేయటం జరుగుతుందన్నారు. అలాగే గ్రూప్-1 పరీక్షలకు సంబంధించిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 60 మంది అభ్యర్థులకు జనవరి 5 నుండి 60 రోజులపాటు ఉచిత శిక్షణ, స్టైఫండ్, ఉచిత స్టడీ మెటీరియల్ ఉంటుందన్నారు. డిగ్రీ మార్కుల ఆధారంగా శిక్షణకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. బయోడేటాతోపాటు, టెన్త్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు( తల్లిదండ్రుల ఆదాయం రూ.1 లక్షలోపు ఉండాలి), ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటులు జత చేసి, రాజాగారితోటలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలన్నారు. ఇతర వివరాలకు 0863-2358071 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

# కొత్త రంగాలను అన్వేషించాలి

ప్రజాశక్తి-గుంటూరు
విద్యార్థులు తమను తాము మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తూ, తమ పరిజ్ఞానంతో కొత్త రంగాలను అన్వేషించాలని గుంటూరులోని ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ డివిజన్ హెచ్ఆర్ వైస్‌ప్రెసిడెంట్ పి.వీరాస్వామి అన్నారు.

మాట్లాడుతున్న వీరాస్వామి

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ టీలో శనివారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 'నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మేనేజ్‌మెంట్ పెర్‌స్పెక్టివ్స్ (ఎన్‌సిఎమ్‌పి2023)' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి సదస్సు ఘనంగా ముగిసింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరులోని ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ డివిజన్ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పి.వీరాస్వామి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ రంగంలో వస్తున్న నూతన ఒరవడులు, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పాఠ్యప్రణాళికలను రూపొందించడం ద్వారా అంతరాలను తగ్గించవచ్చన్నారు.విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.నిధుల సోర్సింగ్, నిధుల కేటాయింపు వంటి వాటిని నేర్చుకునేలా చేయడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగవుతాయని ఆయన నొక్కి చెప్పారు. పరిశ్రమలోని వ్యక్తులను ఇటువంటి కార్యక్రమాలకు ఆహ్వానించినప్పుడు వారు యువ విద్యార్థుల ప్రతిభ గురించి తెలుసుకుంటారని ఆయన హైలైట్ చేశారు. యువత చేసే ప్రతిపనిలోనూ కొత్తదనం కోసం ప్రయత్నించాలన్నారు. దాని వల్ల ప్రతి అనుభవం కలకాలం గుర్తుంటుందని, సులువుగా ఉన్నత శిఖరాలకు చేరే వీలు కూడా కలుగుతుందన్నారు. అనంతరం వీరాస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విజ్ఞాన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌పై శిక్షణ

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సూపర్‌వైజర్లు, డిఇఒలకు హెచ్‌ఎంఐఎస్ డేటాపై శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల డేటాను ఎప్పటికప్పుడు హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈనెల 18 న సియం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నందున ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు, పాంప్లెట్లు ప్రతి ఇంటికీ పంచాలని, ప్రతి ఇంటిలోని సభ్యుల ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఆరోగ్యశ్రీ యాప్‌ను అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ శిక్షణలో స్టాటిస్టికల్ ఆఫీసర్ వి.పద్మజ, ఉప స్టాటిస్టికల్ ఆఫీసర్ భానుశ్రీ పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో ప్రిన్సిపాల్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు
విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం జీవితంలో ఒక మరువలేని అమృత ఘట్టమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాల 1994-98 బ్యాచ్ విద్యార్థులు శనివారం కళాశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో, కళాశాల యాజమాన్యం, సిబ్బంది యోగక్షేమా లు తెలుసుకుంటూ, తోటి మిత్రులతో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానంలో గౌరవం పొందే విధంగా తయారు చేయటమే లక్ష్యమని, అందుకు విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, అల్యూనీ సెల్ కన్వీనర్ డాక్టర్ స్వర్ణశ్రీ ప్రసంగిం చారు.

## చిప్స్‌లో ముగిసిన స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్

ఉమానందన్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-గుంటూరు
చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజీలో వారం రోజులపాటు నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ఫార్మ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డీన్ ఉమానందన్ మిశ్రా పాల్గొని ఫార్మా ఇండస్ట్రీలో ఉండే వివిధ విభాగాల గురించి అవగాహన కల్పించారు. ఆరగాన్ లైఫ్‌సైన్సెస్ నుండి సువీర్ శ్రీవాస్తవ, వారి బృందం ఐదు రోజుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని గుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్, గుడ్ లేబరేటరీ ప్రాక్టీస్, క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అష్యూరెన్స్, ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. ఫార్మా రంగంలో కంప్యూటింగ్ స్కిల్స్ గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర ప్రసంగించారు.

## చలపతిలో క్విజ్ పోటీలు

విజేతలతో జగన్నాధరావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు
లాంలోని చలపతి ఫార్మసీలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఫార్మకో ఎకనామిక్స్ అండ్ ఔట్ రీసెర్చ్(ఐఎస్‌పిఒఆర్) ఏపీయు స్టూడెంట్ చాప్టర్ సహకారంతో శనివారం జాతీయ స్థాయి ఫార్మాక్విజ్ పోటీలు నిర్వహించారు. కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.యస్.జగన్నాధరావు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమన్నారు. ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని సృష్టించగలిగే బాధ్యత ప్రతి ఫార్మశిస్టు చేతుల్లో ఉందన్నారు. ఫార్మశిస్టులు లేని ప్రపంచం ఊహకు అందదని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ఐఎస్‌పిఒఆర్ స్టూడెంట్ చాప్టర్‌ను 2013లో స్థాపించిన నాటి నుండి ప్రతి ఏడాది ఉచిత మెడికల్ క్యాంప్‌లు, ఆరోగ్య అవగాహన క్యాంపులు, క్విజ్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్విజ్ పోటీల్లో 10 కళాశాల నుండి 80 టీములు పాల్గొన్నాయి. మొదటి బహుమతిని చలపతి కళాశాల, రెండో బహుమతి ప్రియదర్శిని కాలేజి, మూడు, నాలుగు బహుమతులు చలపతి కాలేజి టీములు సాధించాయి. గెలుపొందిన బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో స్టూడెంట్ చాప్టర్ ప్రెసిడెంట్ యం.యం.వి.యస్.మేఘన పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులతో నాయుడు చక్రనాగ్ తదితరులు

## ప్రజ్ఞ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక గుండారావుపేట చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బాలబాలికలు భక్తి గీతాలకు అనుగుణంగా ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాతలు ఆడి, పాడి సందడి చేస్తూ చిన్నారులకు కేకులు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకుపైగా నాణ్యమైన విద్య బోధనతోపాటు కులమతాలకు అతీతంగా పండుగల పరమార్థాన్ని తెలియజేసేలా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ డి.జాన్ మోహన్ ప్రార్ధనలు నిర్వహించగా, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 అథ్లెటిక్స్ జాతీయ పోటీలకు వాగ్దేవి విద్యార్థులు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ఈనెల 12, 13 తేదీలలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించిన తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. అండర్ 19 విభాగంలో జజ్జూరి యశ్వంత్ 800 మీటర్ల పరుగు పందెంలో 3 వ స్థానం, జావెలిన్ త్రో లో గుత్తికొండ మోహన్ 3వ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ %ు% కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 26 నుండి మహారాష్ట్రలో జరగబోవు నేషనల్ మీట్ కు ఆంధ్రరాష్ట్రం టీమ్ తరుపున తమ కళాశాల విద్యార్థులు జాతీయ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు.జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చాటి కళాశాలకు, తల్లిదండ్రులకు, పల్నాడు ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాలల డైరెక్టర్లు కట్ట రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కష్టారావు, పి.వి.అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తోటి విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్న విద్యార్థులను అభినందించారు.

## పల్నాడు జిల్లా టిడిపి మీడియా కో-ఆర్డినేటర్‌గా గంగిరెడ్డి నియామకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పల్నాడు జిల్లా టిడిపి మీడియా కోఆర్డినేటర్‌గా గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనే యులు ఉత్తర్వులు జారీ చేశారు. రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఇప్పటికే తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా నియమించిన జివి ఆంజనేయ లుకు, టిడిపి నరసరావుపేట నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ కు, టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు.